https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 01 సంచిక : 309 సోమవారం 26-1-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో
నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...
మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు
9989788438, 9505485656.

# నిధులు రాబట్టాలి!

## మీకు అప్పగించిన శాఖలతో సంప్రదింపులు జరపాలి

- టీడీపీ ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం
- అమరావతి చట్టబద్ధత బిల్లు ఈ పార్లమెంటు సమావేశాల్లోనే
- మంత్రి, అధికారులతో టచ్‌లో ఉండండి
- తెలంగాణ ప్రాజెక్టులకు మనం అభ్యంతరం చెప్పలేదు
- నల్లమలసాగర్‌పై ఆ రాష్ట్ర వాదన కరెక్టు కాదు
- పార్లమెంటులో స్పష్టంగా తెలియజేయండి
- కలెక్టర్ల సదస్సుకూ వర్చువల్‌గా హాజరు కావాలి
- టీడీపీపీ భేటీలో ఎంపీలకు చంద్రబాబు ఆదేశం



**అమరావతి, జనవరి 25**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఈ పార్లమెంటు సమావేశాల్లోనే మోదీ ప్రభుత్వం బిల్లు పెట్టనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. దీనిపై కేంద్రంలోని సంబంధిత మంత్రి, అధికారులతో టచ్?లో ఉండాలని టీడీపీ ఎంపీలకు సూచించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ నెల 28 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలు, కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులపై సీఎం వారికి దిశానిర్దేశం చేశారు. 'రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకం. మన రాష్ట్రానికి ఇంకేం సాధించవచ్చో ఆలోచించి నిధులు రాబట్టాలి. మీ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టాలి. కేంద్రంలోని వివిధ శాఖలతో సంప్రదింపులు జరపడానికి ఎంపీలకు కొన్ని శాఖలను అప్పజెప్పాం. ఆయా శాఖలకు సంబంధించి ఏపీలో జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలి. మంత్రులు, కార్యదర్శులతో మాట్లాడాలి. రాష్ట్ర అంశాలపై అవగాహనకు ఫిబ్రవరిలో జరిగే కలెక్టర్ల సదస్సులో ఎంపీలు వర్చువల్‌గా పాల్గొనాలి' అని స్పష్టం చేశారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర-రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ, పూర్వోదయ పథకం, పోలవరం-నల్లమల సాగర్ ఈ మూడింటినీ బడ్జెట్ సమావేశాల్లో ప్రాధాన్యాంశాలుగా తీసుకోవాలన్నారు.

**వివాదాలు వద్దు.. నీళ్లు కావాలి..**

కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్న క్రమంలో ఏపీ ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా చూడాలని ఎంపీలతో సీఎం అన్నారు. 'పోలవరం ప్రాజెక్టుకు తాజా అంచనాలు ఇచ్చాం. దీని నిర్మాణంతోపాటు ఆర్ అండ్ ఆర్ పూర్తి చేయాలి. రూ.12 వేల కోట్లు ఇంకా కేంద్రం నుంచి రావాలి. 2027 జూన్?లో జరిగే గోదావరి పుష్కరాల్లోపు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయగలిగితే బావుంటుంది. అలాగే రాష్ట్రంలో నిర్మించతలపెట్టిన నీటి ప్రాజెక్టులపై పొరుగు రాష్ట్రాలతో వివాదాలు అవసరం లేదు. అదే సమయంలో నల్లమలసాగర్ వంటి అంశాలు పార్లమెంటులో ప్రత్యక్షంగానైనా.. పరోక్షంగానైనా ప్రస్తావనకు వస్తే మన వాదనలను గట్టిగా వినిపించాలి. తెలంగాణ కాళేశ్వరం నిర్మించి, మంజీరాకు నీళ్లను తరలించినా ఏపీ అభ్యంతరం చెప్పలేదని కేంద్రానికి అర్థమయ్యేలా చెప్పాలి. అదే సందర్భంలో నల్లమలసాగర్ ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో తెలంగాణ అభ్యంతరం చెప్పడం కరెక్టు కాదని వివరించాలి. ఇక అమరావతి నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. రెండో దశ కూడా ప్రారంభం కానుంది' అని వెల్లడించారు. పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించామని సీఎం ఎంపీలకు వివరించారు.

మిగతా 3లో...

### గుంపు మేస్త్రికి అనుకూలంగా..

# గుంటనక్క!

- గుంటనక్క వాటాలు తేలకనే అలా మాట్లాడుతున్నారు
- పెద్దచేపకు లాభం కోసమే గుంటనక్క కుట్రలు
- మహేశ్‌గౌడ్ జాగృతిలోకి వస్తే జాతీయ కన్వీనర్‌ను చేస్తా!
- మీడియాతో కల్వకుంట్ల కవిత
- ఆ నక్కను అనుసరిస్తూ గుంతలో పడ్డ కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 25**

బీఆర్ఎస్‌లోనే ఉంటూ కేసీఆర్‌కు ద్రోహం చేయాలని గుంటనక్క చూస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. అందులో భాగంగానే పార్టీలో కొనసాగుతూ గుంపు మేస్త్రికి అనుకూలంగా ఉంటోందన్నారు. ఆ గుంటనక్కను అనుసరిస్తూ కేటీఆర్ గుడ్డిగా గుంతలో పడ్డారని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు సింగరేణిలో జరిగిన టెండర్లు, కాంట్రాక్టులపై విచారణ జరపాలని బీఆర్ఎస్ నేతలు ఏ ఉద్దేశంతో డిమాండ్ చేస్తున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సింగరేణిలో కాంగ్రెస్ వాటాలు తేలలేదని గుంటనక్క అంటున్నారని.. అసలు గుంటనక్క వాటాలు తేలకపోవడంతోనే అలా మాట్లాడుతున్నారని చెప్పారు.

మిగతా 3లో...

### మున్సిపల్ ఎన్నికల్లో

# క్లీన్‌స్వీప్ లక్ష్యం..

- మంత్రి పొంగులేటి
- అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయమే తుది నిర్ణయం
- వారసత్వ రాజకీయాలకు చోటులేదు
- టికెట్ రాకపోయినా పార్టీనే బలోపేతం చేయాలి



**ఖమ్మం, జనవరి 25**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ సాధించడమే కాంగ్రెస్ లక్ష్యమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఇల్లెందు, ఏదులాపురం మున్సిపాలిటీల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో పార్టీ ప్రజాభిప్రాయమే తుది నిర్ణయమని మంత్రి తెలిపారు. పార్టీ పట్ల విధేయత, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. వారసత్వ రాజకీయాలకు తమ పార్టీలో చోటులేదని, తన రక్త సంబంధీకులకు కూడా టికెట్లు ఇవ్వబోనని స్పష్టంచేశారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో శాస్త్రీయ సర్వేలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శివరాత్రి లోపు ఎన్నికలు, కౌంటింగ్, ప్రమాణ స్వీకార కార్యక్రమాలు పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్న మంత్రి, సమయం తక్కువగా ఉన్నందున పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఏదులాపురం, ఇల్లెందుల అభివృద్ధికి ఇప్పటికే కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్టు తెలిపారు. టికెట్ రాకపోయిన వారు నిరాశ చెందకుండా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. అసంతృప్తితో ఇతర పార్టీల వైపు వెళ్లడం రాజకీయ భవిష్యత్తుకు హానికరమని హెచ్చరి ంచారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, అధికారంలో ఉన్నం దున భవిష్యత్తులో కో-- ఆప్షన్ సభ్యులుగా లేదా ప్రభుత్వంలోని ఇతర పదవుల ద్వారా సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కార్యకర్తలే తన బలమని, వారి కష్టమే తనకు గౌరవమని పేర్కొంటూ, నమ్మకం ఉంచిన వారందరికీ అండగా ఉంటానని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

### త్వరలోనే మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా

# భారత్..

### జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి గణతంత్ర ప్రసంగం



న్యూఢిల్లీ: భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సోమవారం జనవరి 26 సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళులర్పించారు రాష్ట్రపతి. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ హోదా, గతం, వర్తమానం, భవిష్యత్తులో దేశ దిశానిర్దేశాన్ని చాటిచెప్పే అమూల్యమైన సందర్భం ఇదని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. సోమవారం నాడు దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఆదివారం నాడు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశ ప్రజాస్వామ్య జర్నీని వివరిస్తూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలు భారత రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ నిబంధనల ద్వారా పటిష్టమైన జాతీయ స్ఫూర్తిని, దేశ సమైక్యతను రాజ్యాంగ నిర్మాతలు పాదుకొలిపారని చెప్పారు. బలమైన స్వాతంత్రోద్యమంతో 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చిందని, స్వతంత్ర దేశ పౌరులుగా మన భవిష్యత్తును మనమే నిర్దేశించుకునే హక్కు పొందామని, 1950 జనవరి 26 నుంచి మన గణతంత్ర దేశాన్ని రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన దిశగా ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు. నారీశక్తి ప్రాధాన్యతను ద్రౌపది ముర్ము ప్రముఖంగా ప్రస్తావిస్తూ.. వికసిత్ భారత్ నిర్మాణంలో నారీశక్తి కీలకమని అన్నారు. సంప్రదాయ స్టీరియోటైప్‌ను బ్రేక్ చేస్తూ మహిళలు ముందుకు దూసుకెళ్తున్నారని, దేశాభివృద్ధిలో చురుకుగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. వ్యవసాయ రంగం నుంచి అంతరిక్షం వరకూ, స్వయం ఉపాధి నుంచి సాయుధ బలగాల వరకూ మహిళలు ప్రతిరంగంలోనూ తమదైన బలమైన ముద్రను చాటుతున్నారని అన్నారు. గత ఏడాది నవంబర్‌లో ఐసీసీ మహిళా క్రికెట్ వరల్డ్ కప్‌ను, బ్లయిండ్ ఉమన్ టీ-20 వరల్డ్ కప్‌ను మన ఆడకూతుళ్లు సొంతం చేసుకున్నారని అన్నారు. గత ఏడాది చెస్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కూడా ఇద్దరు భారతీయ మహిళల మధ్యే జరిగిందని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వంపై రాష్ట్రపతి ప్రశంసలు కురిపించారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అంతరాన్ని తగ్గించగలిగిందని అన్నారు. ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. జీఎస్?టీ అమలు, ఒన్ నేషన్-వన్ మార్కెట్ వంటి నిర్ణయాలను ప్రశంసించారు. ఇటీవల తీసుకున్న నిర్ణయాలతో జీఎస్‌టీ సిస్టమ్ మరింత సమర్థవంతంగా దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయగలిగిందన్నారు. 'ఆపరేషన్ సిందూర్'తో భారత సైన్యం సాధించిన విజయాన్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రశంసించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రశిబిరాలను వ్యూహాత్మకంగా సైన్యం ధ్వంసం చేసిందని, రక్షణ రంగంలో ఆత్మనిర్భరత (స్వయం సమృద్ధిని)కు ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని కొనియాడారు.



### శుభాంశు శుక్లాకు అశోక చక్ర అవార్డు..

న్యూఢిల్లీ: భారతదేశ కీర్తిపతాకను అంతరిక్షంలో రెపరెపలాడించిన ఇస్రో వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాకు దేశ అత్యున్నత పీస్?టైమ్ గ్యాలెంటరీ అవార్డు 'అశోక చక్ర' ను ప్రకటించారు. దీనికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఈనెల 26న ఢిల్లీలో జరుగనున్న గణతంత్ర వేడుకల్లో ఈ అవార్డును శుక్లాకు ప్రదానం చేయనున్నారు. గత ఏడాది జూన్‌లో జరిగిన 'యాక్సియమ్-4' మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడుగా 40 ఏళ్ల శుభాంశు శుక్లా రికార్డు నెలకొల్పారు. సుమారు 18 రోజులు అక్కడే ఉండి అంతరిక్ష పరిశోధనలకు అవసరమైన కీలక ప్రయోగాలు చేశారు. ఖగోళంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టం, మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పనిచేస్తుందనే అంశాలపై ఒక వీడియాను చిత్రీకరించడం, అంతిరిక్షంలో మానవ వ్యోమగాముల పరిస్థితిపై అధ్యయనం వంటివి చేశారు. దీంతో అంతరిక్ష పరిశోధనలో చూపిన అసమాన ధైర్యసాహసాలకు గాను 'అశోక చక్ర' అవార్డుకు ఆయనను ఎంపిక చేశారు. అంతరిక్షంలో సాధించిన విజయాలతోపాటు అత్యంత అనుభవజ్ఞుడైన ఫైటర్ పైలట్ క్రెడిట్ కూడా శుక్లాకు ఉంది.

# దళిత నేతపై కక్షపూరిత చర్యలు అన్యాయం: కేటీఆర్..

- వరంగల్‌లో బీఆర్ఎస్ నేత సదాంత్‌పై వేధింపుల ఆరోపణ
- నోటీసుల్లేకుండా షెడ్ కూల్చివేతపై ఫిర్యాదు - చట్టపరంగా పోరాడతాం: కేటీఆర్ భరోసా



**హైదరాబాద్, జనవరి 25**

వరంగల్ నగరానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ 29వ డివిజన్ అధ్యక్షుడు, దళిత సామాజికవర్గానికి చెందిన కొడకండ్ల సదాంత్?పై అధికార పక్షం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా ఖండించారు. ఆదివారం హైదరాబాద్ నందినగర్ నివాసంలో సదాంత్?తో పాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజ్ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, దోమ రమేష్?లతో కలిసి కేటీఆర్?ను కలిసిన సందర్భంగా ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వరంగల్ భద్రకాళి ఆలయం సమీపంలోని ఒక ప్రైవేట్ స్థలంలో నివసిస్తూ వ్యాపారం కోసం నిర్మించుకున్న షెడ్డును ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు కూల్చివేశారని సదాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను క్రమం తప్పకుండా కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నానని, ట్రేడ్ లైసెన్స్, లీజ్ అగ్రిమెంట్ వంటి అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ తెల్లవారుజామున 5:30 గంటలకు మూడు జెసిబి లతో వచ్చి అక్రమంగా ధ్వంసం చేశారని వివరిం చారు. బీఆర్ఎస్ పార్టీలో యాక్టివ్‌గా ఉన్న కారణం గానే స్థానిక ఎమ్మెల్యే, మేయర్ ఒత్తిడితో ఈ దౌర్జన్యం జరిగిందని ఆరోపిం చారు. ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్, ఒక దళిత బిడ్డను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని వేధింపులకు గురిచేయడం అన్యాయమని అన్నారు. ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ సహిం చదని, బాధితుడి హక్కులను కాపాడేందుకు పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

## సీఎం బాగోతం బయటకు రాకూడదనే..

**బొగ్గు కుంభకోణం నుంచి రేవంత్‌ను బయటపడేసేందుకు భట్టి విఫలయత్నం**

**6 వేల కోట్ల సింగరేణి నిధుల స్కాంను త్వరలో బయటపెడతా: హరీశ్‌రావు**



**హైదరాబాద్, జనవరి 25:**
సింగరేణి కుంభకోణంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంటే.. సీఎం రేవంత్? రెడ్డి, ఆయన బావమరిది బాగోతం బయటకు రాకుండా ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. తనకు లేఖ రాస్తే రేవంత్ రెడ్డితో మాట్లాడతానని భట్టివిక్రమార్క అనడం విచిత్రంగా ఉందని, సాక్షాత్తూ ముఖ్యమంత్రే ఈ అవినీతికి సూత్రధారి అని తాము చెబుతుంటే ఆయనతో మాట్లాడితే ఏం ప్రయోజనమని హరీశ్? ప్రశ్నించారు. భట్టి మొన్నటి ప్రెస్ మీట్‌లో బొగ్గు కుంభకోణంపై స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా తన మాటల గారడీతో, నాలుగు కాగితాలు చూపి మసి పూసి మారేడు కాయ చేశారని విమర్శించారు. తన 40 ఏళ్ల అనుభవాన్ని ఉపయోగించి ముఖ్యమంత్రిని బొగ్గు స్కాం నుంచి బయటపడేసేందుకు విఫల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో హరీశ్ మీడియాతో మాట్లాడారు. భట్టి ఓబీ రిమూవల్ కాంట్రాక్టు పద్ధతికి వర్తించని నిబంధనలు చూపించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గతంలో ఎప్పుడూ కూడా ఓబీ పనులకు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం లేనేలేదన్నారు. 'సైనిక్ స్కూల్ వాళ్ళు ఒక టెండర్ పిలిచారు. ఇందులో క్లాత్ డ్రైయర్ సరఫరా, ఏర్పాటు కోసం సైట్ విజిట్ పెట్టారు. దాన్ని తీసుకొచ్చి సింగరేణి ఓబీ కాంట్రాక్టుకు లింకు పెట్టి చూపడం హాస్యాస్పదమ'ని పేర్కొన్నారు. సైనిక్? స్కూళ్లలో బట్టలు ఆరబెట్టే మిషన్ల ఏర్పాటుకు సంబంధించిన నిబంధనను సింగరేణి సంస్థలో ఓబీ టెండర్లకు ముడిపెట్టి భారీ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. టెండర్లలో పోటీని తగ్గించి, తమ అనుయాయులకు పనులు కట్టబెట్టేందుకు 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే వింత నిబంధన తెచ్చారన్నారు. 2018 నుంచి 2024 వరకు ఓబీ టెండర్లలో ఈ షరతు లేదని, మరి ఇప్పుడు 2025-26లో మాత్రమే అదీ కొన్ని ఎంపిక చేసిన టెండర్లకే అకస్మాత్తుగా ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. 'మే 2025 నుంచి ఎంతమంది కాంట్రాక్టర్లు సైట్లు సందర్శించారు, ఎన్ని ఈమెయిల్స్?, లేఖలు వచ్చాయి, ఎన్ని సర్టిఫికెట్లు జారీ అయ్యాయి, మిగిలిన వాటిని కారణం చెప్పకుండా ఎందుకు తిరస్కరించారో శ్వేతపత్రం విడుదల చేయాల'ని డిమాండ్ చేశారు. ఎన్‌సీసీ, జీఆర్ఎన్, మహాలక్ష్మి ఇలా ఎన్నో కంపెనీలు తమకు సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని మెయిల్స్ చేశాయని, వాటిని బయటపెట్టాలని, లేదంటే తానే బయటపెడతానని హరీశ్‌రావు హెచ్చరించారు.

# నైనీ పెద్ద సమస్య కాదు

**రాజకీయాలకతీతంగా సింగరేణి కోసం పని చేస్తాం**

**కార్మికుల రక్తం తాగుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్**

**కేసీఆర్ అవినీతి వల్లే జీతాలివ్వలేని దుస్థితి**

**ప్రైవేటీకరణ ఎప్పటికీ జరగదు: కిషన్‌రెడ్డి**




**కొత్తగూడెం, జనవరి 25**
నైనీ బొగ్గు బ్లాకు అంశం పెద్ద సమస్య కాదని, దానిని పరిష్కరిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయాలను పక్కన పెట్టి నైనీ విషయంలో సింగరేణి ప్రయోజనాల కోసం పని చేస్తామని చెప్పారు. నైనీ టెండర్లకు సంబంధించి ఇప్పటికే దర్యాప్తు కమిటీ వేయగా.. ఢిల్లీకి వెళ్లిన అనంతరం ఆ నివేదికను పరిశీలిస్తామన్నారు. ఆదివారం ఆయన కొత్తగూడెం కోల్‌బెల్ట్‌లో పర్యటించారు. రుద్రంపూర్?లోని పీవీకే-5 ఇంక్లైన్ గనిని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. కొత్తగూడెంలోని సింగరేణి ఇల్లెందు అతిథి గృహంలో కార్మిక సంఘాల నేతలతో భేటీ అయ్యారు. అనంతరం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన బీజేపీ మునిసిపల్ ఎన్నికల విజయసంకల్ప సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్?రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్? సింగరేణి కార్మికుల రక్తం తాగుతున్నాయని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబమంతా సింగరేణిని దోచుకుందని ఆరోపించారు. బ్యాంకుల నుంచి అప్పు తెచ్చి కార్మికులకు జీతాలిచ్చే పరిస్థితికి కేసీఆర్ అవినీతి పాలనే కారణమని విమర్శించారు. ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీ వస్తే రూ.10 కోట్లు సింగరేణి నుంచి ఖర్చు పెట్టారని, ఫుట్‌బాల్‌కు సింగరేణికి ఏం సంబంధమని ప్రశ్నించారు. సంస్థకు చెందిన రూ.51 కోట్లను ప్రభుత్వం వాడుకొని తిరిగి ఇవ్వకపోవడంతో సింగరేణి ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ జరుగుతోందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అది ఎప్పటికీ జరగదని కిషన్?రెడ్డి అన్నారు. సింగరేణిలో ఖర్చు తగ్గించుకుని, ఉత్పత్తిని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. 35వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచడంతోపాటు, సింగరేణికి రావాల్సిన బకాయిల వసూళ్ల విషయంపై ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. కాగా, ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డి కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటు అంశంపై కిషన్‌రెడ్డితో చర్చించారు. కోల్ ఇండియా తరహా వేతన చట్టాన్ని అమలు చేయాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడిక్కడ తెలంగాణను దోచుకున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. దోచుకున్నసొమ్మును పంచుకునేందుకు కొట్లాడుకుంటూ కేసీఆర్‌కుటుంబం రోడ్డున పడిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ సైతం బీఆర్ఎస్ మాదిరిగా ఎక్కడపడితే అక్కడ దోచుకుంటోందని విమర్శించారు.

# తెలుగు పోలీసులకు పతకాల పంట

**భారీగా శౌర్య, ప్రతిభా, రాష్ట్రపతి సేవా పతకాలు.. తెలంగాణ నుంచి 23 మంది ఎంపిక**

**న్యూఢిల్లీ/హైదరాబాద్/శంకర్‌పల్లి, జనవరి 25**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విధి నిర్వహణలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించి, విశేష సేవలందించిన పోలీస్ అధికారులకు భారీగా శౌర్య, సేవా పతకాలు లభించాయి. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర హోం శాఖ ఆదివారం ప్రకటించిన ఈ పతకాల్లో తెలంగాణకు 23, ఆంధ్రప్రదేశ్‌కు 19 దక్కాయి. దేశవ్యాప్తంగా పోలీస్, ఫైర్ సర్వీస్, హోంగార్డ్ అండ్ సివిల్ డిఫెన్స్, కరెక్షనల్ సర్వీసులకు చెందిన 982 మందికి పతకాలు ప్రకటించారు. 125 మందికి శౌర్య పతకాలు (గ్యాలెంట్రీ మెడల్స్?), 101 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 756 మందికి ప్రతిభా సేవా పతకాలు (మెడల్స్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) లభించాయి.



తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హెడ్ కానిస్టేబుల్ మర్రి వెంకట్‌రెడ్డికి శౌర్య పతకం (గ్యాలెంట్రీ మెడల్) లభించింది. జీఎస్ ప్రకాశ్‌రావు (అదనపు ఎస్పీ), అన్ను దామోదర్‌రెడ్డి (ఎస్?ఐ)కి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు లభించాయి.

పోలీస్ సర్వీస్ విభాగం కింద 12 మంది పోలీసులకు ప్రతిభా సేవా పతకాలు లభించాయి. వీరిలో బడుగుల సుమతి (ఐజీ), పాగుంట వెంకట్రాములు (కమాండెంట్), మొగిలిచర్ల శంకర్? (డీఎస్పీ), భానుమూర్తి (సీనియర్? కమాండెంట్), కేవీఎం ప్రసాద్? (డీసీపీ), సి.వంశీమోహన్‌రెడ్డి (డీఎస్పీ), టి.లక్ష్మి (డీఎస్పీ), బూర ఎల్లయ్య (ఎస్ఐ), వి. పురుషోత్తంరెడ్డి (ఎస్ఐ), సయ్యద్ అబ్దుల్ కరీం (ఎస్ఐ), బి. ఆనందం (ఏఎసఐ), పైలి మనోహర్ (హెడ్ కానిస్టేబుల్) ఉన్నారు.

## ఆర్జేడీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తేజస్వి యాదవ్



పాట్నా: రాష్ట్రీయ జనతాదళ్ కు ఇప్పుడు కొత్త చీఫ్ వచ్చారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌ను ఆర్జేడీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్?గా లాలూ ప్రసాద్ యాదవ్ ఆదివారంనాడు నియమించారు. 'నూతన యుగారంభం..ఆర్జేడీ జాతీయ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా తేజస్వి యాదవ్ నియమితులయ్యారు' అంటూ ఆర్జేడీ అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. ఆర్జేడీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశం ఆదివారంనాడిక్కడ ప్రారంభమైంది. లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య రబ్రీదేవి, పార్టీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సమావేశంలో తేజస్వి నియామకాన్ని పార్టీ అధికారికంగా ప్రకటించింది. నియామక పత్రాన్ని తేజస్వికి లాలూ ప్రసాద్ అందజేశారు. లాలూ ప్రసాద్ చిన్నకుమారుడైన తేజస్వి మొదట్నించి లాలూ వారసుడిగా ప్రచారంలో ఉన్నారు. లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ గత ఏడాది పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. తాజాగా తేజస్వి కీలక నియామకంతో కుటుంబ వారసత్వాన్ని ఆయన ముందుకు తీసుకెళ్లనున్నారు. తేజస్వి యాదవ్ 2020లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీని తన నాయకత్వంలో ముందుకు తీసుకెళ్లారు. ఆ ఎన్నికల్లో అసెంబ్లీలో అతిపెద్ద పార్టీగా ఆర్జేడీ నిలిచింది.

## మేడ్చల్ జిల్లాలో హాస్టల్‌లో

# అగ్నిప్రమాదం

**అల్వాల్ సిటిజన్ కాలనీలో ఘటన**

**పొగకు ఆరుగురు విద్యార్థులు స్పృహ కోల్పోవడం**

**సకాలంలో సహాయక చర్యలు**



**మేడ్చల్ జిల్లా, జనవరి 25**
మేడ్చల్ జిల్లాలోని అల్వాల్ సిటిజన్ కాలనీలో ఉన్న నైన్ ఎడ్యుకేషన్ హాస్టల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుని తీవ్ర కలకలం రేగింది. హాస్టల్ నాలుగో అంతస్తులో ఉన్న ఎయిర్ కండీషనర్లు ఒక్కసారిగా బ్లాస్ట్ కావడంతో మంటలు చెలరేగినట్లు సమాచారం. ఆ మంటలు వేగంగా ఐదో అంతస్తుకు వ్యాపించడంతో హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల కారణంగా భారీగా పొగ ఏర్పడింది. హాస్టల్ భవనం మొత్తం గ్లాస్‌తో నిర్మించబడటంతో పొగ బయటకు వెళ్లే అవకాశం లేకుండా విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఐదో అంతస్తులోని గదిలో ఉన్న 20 మంది విద్యార్థుల్లో ఆరుగురు పొగను ఎక్కువగా పీల్చుకోవడంతో స్పృహ కోల్పోయారు. మిగతా విద్యార్థులు కూడా తీవ్ర అస్వస్థతకు గురైనట్లు అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. నాలుగు అంబులెన్సులు, ఒక ఫైర్ ఇంజన్‌తో సహాయక చర్యలు చేపట్టారు. స్పృహ కోల్పోయిన ఆరుగురు విద్యార్థులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. భవనంలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్న అంశంపై కూడా విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన హాస్టళ్లలో భద్రతా చర్యలపై మరింత అప్రమత్తత అవసరమని సూచిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## సోమశిలను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

**మంత్రి జూపల్లి**

**ఎకో టూరిజం పార్కు పరిశీలన, బోటింగ్ విహారం**

**సోమశిల-శ్రీశైలం బ్యాక్‌వాటర్స్ ప్రకృతి అందాలకు ప్రశంసలు**

**ఆధ్యాత్మికం-పర్యాటకం సమన్వయమే లక్ష్యం**



**నాగర్‌కర్నూల్, జనవరి 25**
సోమశిల ఎకో టూరిజం పార్కును రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించి అక్కడి మౌలిక వసతులు, ప్రకృతి అందాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సోమశిల తీరం నుంచి ఎకో పార్కు వరకు బోటులో విహరించి, వ్యూ పాయింట్ నుంచి కృష్ణా నది, పరిసర ప్రకృతి దృశ్యాలను వీక్షించారు. ఈ అనుభూతి ఎంతో ఆనందాన్నిచ్చిందని మంత్రి తెలిపారు. సోమశిల-శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్స్‌లోని ప్రకృతి సౌందర్యం పర్యాటక ప్రేమికులకు సరికొత్త అనుభూతిని అందిస్తోందని మంత్రి పేర్కొన్నారు. వ్యూ పాయింట్ వద్ద కనిపించే దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తాయని, ఎకో పార్కు పరిసరాల్లో అప్పుడప్పుడు పులులు వంటి వన్యప్రాణులు దర్శనమివ్వడం ఈ ప్రాంత పర్యాటకానికి మరింత ఆకర్షణను చేకూరుస్తోందని అన్నారు. తెలంగాణ గ్రామీణ ప్రజలతో పాటు దేశ విదేశీ పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించేలా సోమశిలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. సోమశిల ప్రాంతం విహారకేంద్రంగానే కాకుండా 15 శివాలయాల సముదాయంతో ఆధ్యాత్మిక క్షేత్రంగానూ వెలుగొందుతోందని మంత్రి తెలిపారు. పర్యాటకుల సౌకర్యార్థం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమశిల నుంచి శ్రీశైలం వరకు ఐదు గంటల పాటు సాగే ప్రత్యేక బోటింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో నదీ తీర అందాలను ఆస్వాదిస్తూ సాగే విహారం మధురానుభూతిని కలిగిస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న హరిత-మృగవాణి రిసార్ట్స్ పర్యాటకులకు అద్భుతమైన వసతి కల్పిస్తున్నాయని, సమీపంలోని మల్లెల తీర్థం, పాలధార, పంచదార జలపాతాలు సందర్శకులకు కనువిందు చేస్తున్నాయని మంత్రి వివరించారు. రాష్ట్రంలోని పర్యాటక సంపదను ప్రపంచానికి పరిచయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో ముందుకెళ్తోందని జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

# నిధులు రాబట్టాలి!

## మీకు అప్పగించిన శాఖలతో సంప్రదింపులు జరపాలి

**టీడీపీ ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం**
**అమరావతి చట్టబద్ధత బిల్లు ఈ పార్లమెంటు సమావేశాల్లోనే**
**మంత్రి, అధికారులతో టచ్‌లో ఉండండి**
**తెలంగాణ ప్రాజెక్టులకు మనం అభ్యంతరం చెప్పలేదు**
**నల్లమలసాగర్‌పై ఆ రాష్ట్ర వాదన కరెక్టు కాదు**
**పార్లమెంటులో స్పష్టంగా తెలియజేయండి**
**కలెక్టర్ల సదస్సుకూ వర్చువల్‌గా హాజరు కావాలి**
**టీడీపీపీ భేటీలో ఎంపీలకు చంద్రబాబు ఆదేశం**



**అమరావతి, జనవరి 25**
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఈ పార్లమెంటు సమావేశాల్లోనే మోదీ ప్రభుత్వం బిల్లు పెట్టనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. దీనిపై కేంద్రంలోని సంబంధిత మంత్రి, అధికారులతో టచ్?లో ఉండాలని టీడీపీ ఎంపీలకు సూచించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ నెల 28 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలు, కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులపై సీఎం వారికి దిశానిర్దేశం చేశారు. 'రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకం. మన రాష్ట్రానికి ఇంకేం సాధించవచ్చో ఆలోచించి నిధులు రాబట్టాలి. మీ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టాలి. కేంద్రంలోని వివిధ శాఖలతో సంప్రదింపులు జరపడానికి ఎంపీలకు కొన్ని శాఖలను అప్పజెప్పాం. ఆయా శాఖలకు సంబంధించి ఏపీలో జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలి. మంత్రులు, కార్యదర్శులతో మాట్లాడాలి. రాష్ట్ర అంశాలపై అవగాహనకు ఫిబ్రవరిలో జరిగే కలెక్టర్ల సదస్సులో ఎంపీలు వర్చువల్‌గా పాల్గొనాలి' అని స్పష్టం చేశారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర-రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ, పూర్వోదయ పథకం, పోలవరం-నల్లమల సాగర్ ఈ మూడింటినీ బడ్జెట్ సమావేశాల్లో ప్రాధాన్యాంశాలుగా తీసుకోవాలన్నారు.

**వివాదాలు వద్దు.. నీళ్లు కావాలి..**
కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్న క్రమంలో ఏపీ ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా చూడాలని ఎంపీలతో సీఎం అన్నారు. 'పోలవరం ప్రాజెక్టుకు తాజా అంచనాలు ఇచ్చాం. దీని నిర్మాణంతోపాటు ఆర్ అండ్ ఆర్ పూర్తి చేయాలి. రూ.12 వేల కోట్లు ఇంకా కేంద్రం నుంచి రావాలి. 2027 జూన్?లో జరిగే గోదావరి పుష్కరాల్లోపు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయగలిగితే బావుంటుంది. అలాగే రాష్ట్రంలో నిర్మించతలపెట్టిన నీటి ప్రాజెక్టులపై పొరుగు రాష్ట్రాలతో వివాదాలు అవసరం లేదు. అదే సమయంలో నల్లమలసాగర్ వంటి అంశాలు పార్లమెంటులో ప్రత్యక్షంగానైనా.. పరోక్షంగానైనా ప్రస్తావనకు వస్తే మన వాదనలను గట్టిగా వినిపించాలి. తెలంగాణ కాళేశ్వరం నిర్మించి, మంజీరాకు నీళ్లను తరలించినా ఏపీ అభ్యంతరం చెప్పలేదని కేంద్రానికి అర్థమయ్యేలా చెప్పాలి. అదే సందర్భంలో నల్లమలసాగర్ ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో తెలంగాణ అభ్యంతరం చెప్పడం కరెక్టు కాదని వివరించాలి. ఇక అమరావతి నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. రెండో దశ కూడా ప్రారంభం కానుంది' అని వెల్లడించారు. పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించామని సీఎం ఎంపీలకు వివరించారు. ఇచ్ఛాపురం నుంచి తడ వరకు నాలుగు లైన్ల రైల్వే ట్రాక్ వేసేలా చూడాలన్నారు. ఫ్లైఓవర్లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలను రైల్వే శాఖ పెద్దఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉందని, పార్లమెంటు నియోజకవర్గాల్లో అలాంటివి ఏమైనా ఉంటే గుర్తించి, నిధులు తెచ్చుకోవాలని సూచించారు. వైద్య రంగంలో ప్రస్తుతం ఏపీ రెండో స్థానంలో ఉందని, పీపీపీ పద్ధతుల్లో ఆస్పత్రుల నిర్మాణానికి వీజీఎఫ్ కూడా ఇచ్చేందుకు కేంద్రం సుముఖంగా ఉందని చెప్పారు. దీనిని ప్రతి ఎంపీ దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వ్యవహరించాలని కోరారు. సభలో గానీ, క్షేత్రస్థాయిలో గానీ కూటమి లక్ష్యాలకు విఘాతం కలిగించేలా ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవహరించొద్దని ఆదేశించారు. ఈసారి టీడీపీపీ భేటీకి జనసేన, బీజేపీ ఎంపీలను కూడా పిలుద్దామని.. దీనివల్ల మనవాణికి బలం చేకూరుతుందని తెలిపారు. విభజన సమస్యలు, జాతీయ రహదారుల విస్తరణ, సాగరమాల ప్రాజెక్టుల్లో చేపడుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలన్నారు. 'కేంద్రం నుంచి ఏమేరకు నిధులు రాబట్టవచ్చో చూడాలి. రాష్ట్ర స్థాయి అంశాలే కాకుండా జాతీయ స్థాయిలో ఎన్డీయే చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవాలి. ప్రతిపక్షాలు బీజేపీపై విమర్శలు చేస్తున్న సమయంలో ధీటుగా సమాధానం చెప్పేందుకు చొరవ చూపాలి' అని సూచించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, మిగిలిన ఎంపీలు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి లోకేశ్ సమావేశంలో పాల్గొన్నారు. మరో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు హరీశ్, లక్ష్మీనారాయణ హాజరుకాలేదు.

**జీతాలు లేకున్నా మా జీవితాలు మీ చేతుల్లోనే!**
ఎంపీలు విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని.. పార్లమెంటులో మాట్లాడే సమయంలో తగిన సమాచారంతో మాట్లాడితే వ్యక్తిగతంగా ఎంపీలకు, వారితోపాటు పార్టీకి గౌరవంగా ఉంటుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అరకొర పరిజ్ఞానంతో మాట్లాడితే అభాసుపాలవుతామని.. ఇప్పటికీ కొందరు సబ్జెక్ట్‌పరంగా వీక్‌గా ఉన్నారని అలాంటి వారి జీతాలు కట్ చేస్తామన్నారు. ఆ వెంటనే.. అయినా మీ జీతాలు కట్ చేయలేం కదా అని చెప్పారు. కొందరు ఎంపీలు స్పందిస్తూ.. మా జీతాలు మీ చేతుల్లో లేకపోతేం ఏం సార్.. మా జీవితాలు.. మా సీట్లు మీ చేతుల్లోనే ఉన్నాయని అనగా.. సరిగా పనిచేయని వారి విషయంలో అది ఎలాగూ జరుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు.

# ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందే

**- కేంద్రం వైఖరిపై బృందాకారత్ నిప్పులు.. ఘనంగా ప్రారంభమైన 14వ జాతీయ మహాసభలు**
**- కదం తొక్కిన మహిళాలోకం - ఐద్వా సభల వేదికగా పోరాట గర్జన - 26 రాష్ట్రాల ప్రతినిధులతో భారీ ర్యాలీ**




**హైదరాబాద్/రాంనగర్, జనవరి 25**
మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించి, విస్తరించాలని సీపీఎం జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ బృందాకారత్ డిమాండ్ చేశారు. మట్టి తట్టలు ఎత్తి వంద రోజుల ఉపాధితో మహిళలంతా కుటుంబాన్ని పోషించుకుంటుంటే.. ఆ ఉపాధినే రద్దు చేసే ప్రయత్నంలో కేంద్రం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ పథకాన్ని చేజారిపోనివ్వబోమని ప్రతిజ్ఞ చేశారు. ఆదివారం హైదరాబాద్?లోని ఆర్టీసీ క్రాస్? రోడ్స్ దగ్గరున్న ఆర్టీసీ కళ్యాణమండపంలో (కామ్రేడ్? సరోజినీ బా లానందన్, కామ్రేడ్ చంద్రకళ పాండే హాల్)లో ప్రారంభమైన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె ప్రసంగించారు. మిత్రులారా.. సోదరులారా.. అంటూ తెలుగులో మాట్లాడుతూ మహిళల్లో ఉత్సాహం నింపారు. పాలస్తీనా, వెనెజువెలా వంటి దేశాల్లో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలకు సంఘీభావం ప్రకటించారు.మహిళలపై జరుగుతున్న హింస, రాజకీయ అణిచివేత, సామాజిక, ఆర్థిక అన్యాయాలకు వ్యతిరేకంగా ఐద్వా చేస్తున్న పోరాటాన్ని బృందాకారత్? వివరించారు.ఈ నెల 28 వరకు జరగనున్న ఈ ఐద్వా మహాసభల్లో.. 26 రాష్ట్రాల నుంచి సుమారు 850 మంది ప్రతినిధులు పాల్గొననున్నారు. మొదటిరోజు ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పి.కె శ్రీమతి జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభమవగా, ప్రముఖ సినీనటి, రచయిత రోహిణి మొల్లేటి ప్రారంభోపన్యాసం చేశారు.

**ఇంటి నుంచే మార్పు మొదలవ్వాలి: రోహిణి.ఎం**
సమానత్వం అనేది మన ఇళ్ల నుంచే ప్రారంభం కావాలని సినీనటి రోహిణి ఆకాంక్షించారు. "ఆకాశం వైపు చూస్తే మార్పురాదు. పోరాడితేనే మార్పు సాధ్యం. మహిళల హక్కుల్ని ఎవరో నిర్ణయించడం కాదు. మనమే నిర్ధారించుకోవాలి. కట్నకానుకలు ఇవ్వడం, తీసుకోవడం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా నినాదాలు ఇళ్ల నుంచే మొదలవ్వాలి" అని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్రను ఈ సందర్భంగా రోహిణి కొనియాడారు.

**మహిళా ఓట్లపై కేంద్రం కుట్ర: పి.కె. శ్రీమతి**
బెంగాల్, బిహార్ రాష్ట్రాల్లో 25 లక్షలకు పైగా మహిళా ఓటర్ల పేర్లను కేంద్రం అక్రమంగా తొలగించిందని ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పి.కె శ్రీమతి ఆరోపించారు. ప్రారంభసభ అధ్యక్షోపన్యాసంలో కేంద్ర ప్రభుత్వంపై ఆమె తీవ్ర విమర్శలు చేశారు. భారత్‌లో.. నేటికీ మహిళలకు సరైన పోషకాహారం అందకపోవడం శోచనీయమన్నారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజలను ఏకంచేసి విప్లవాత్మక పోరాటాలకు నాయకత్వం వహించిన మల్లు స్వరాజ్యం స్ఫూర్తిగా నూతనోత్తేజం పొందాలని ఐద్వా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాగా సభలో ధావలే, శాంత సిన్హా సహా పలు రాష్ట్రాలకు చెందిన వక్తలు తమ సందేశాలను ఇచ్చారు.

**ఐద్వా మహిళల భారీ ర్యాలీ**
ఐద్వా మహాసభల సందర్భంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్యవిజ్ఞాన కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఆర్టీసీక్రాస్ రోడ్ సమీపంలోని బస్‌భవన్? వద్ద నిర్వహించిన బహిరంగ సభతో ర్యాలీ ముగిసింది. 26రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 850మంది ప్రతినిధులు ఒకే రకమైన వస్త్రధారణతో ర్యాలీలో పాల్గొనడం ఆకట్టుకుంది. 'ఐద్వా జిందాబాద్', 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ర్యాలీ మార్మోగింది. ఈ ర్యాలీలో ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పి.కె.శ్రీమతి, సినీనటి రోహిణి, రామన్ మెగసేస్ అవార్డు గ్రహీత శాంతాసిన్హా, మాజీ ఎంపీ బృందా కారత్, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# గుంపు మేస్త్రికి అనుకూలంగా గుంటనక్క!

**గుంటనక్క వాటాలు తేలకనే అలా మాట్లాడుతున్నారు**
**పెద్దచేపకు లాభం కోసమే గుంటనక్క కుట్రలు**
**మహేశ్‌గౌడ్ జాగృతిలోకి వస్తే జాతీయ కన్వీనర్‌ను చేస్తా!**
**మీడియాతో కల్వకుంట్ల కవిత**
**ఆ నక్కను అనుసరిస్తూ గుంతలో పడ్డ కేటీఆర్**



**హైదరాబాద్, జనవరి 25**
బీఆర్ఎస్‌లోనే ఉంటూ కేసీఆర్‌కు ద్రోహం చేయాలని గుంటనక్క చూస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. అందులో భాగంగానే పార్టీలో కొనసాగుతూ గుంపు మేస్త్రికి అనుకూలంగా ఉంటోందన్నారు. ఆ గుంటనక్కను అనుసరిస్తూ కేటీఆర్ గుడ్డిగా గుంతలో పడ్డారని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు సింగరేణిలో జరిగిన టెండర్లు, కాంట్రాక్టులపై విచారణ జరపాలని బీఆర్ఎస్ నేతలు ఏ ఉద్దేశంతో డిమాండ్ చేస్తున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సింగరేణిలో కాంగ్రెస్ వాటాలు తేలలేదని గుంటనక్క అంటున్నారని.. అసలు గుంటనక్క వాటాలు తేలకపోవడంతోనే అలా మాట్లాడుతున్నారని చెప్పారు. పైగా, ఆయన 2014 నుంచీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నారంటే బీఆర్ఎస్ ప్రభుత్వంపైనే విచారణ అడుగుతున్నట్లు కాదా? అని ప్రశ్నించారు. పాపం కేటీఆర్? కూడా అదే ట్రాప్‌లో పడి, అదేవిధంగా విచారణ జరపాలని సర్కారును డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. సింగరేణి విషయంలో బీఆర్ఎస్ తప్పులే చేయనట్లు మా ట్లాడడం విచిత్రమని, బీఆర్ఎస్ హయాంలో అసలు టెండర్లు ఎకట్ససకు పోలేదని అబద్ధాలు చెప్పడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో దాదాపు 25 టెండర్లు పూర్తయితే.. అందులో కొన్నింటిని 16, 7, 8 శాతానికి పైగా ఎక్కువకు ఇచ్చారని ఆరోపించారు. గుంటనక్క ప్రెస్‌మీట్‌ను చూసిన కేటీఆర్ కూడా అవే విషయాలు మాట్లాడుతున్నారని, ఇటీవల ఆయన మాటలు చూస్తుంటే దారుణమనిపిస్తోందన్నారు. సృజన్‌రెడ్డికి బీఆర్ఎస్ హయాంలోనే సింగరేణి పరిధిలో రెండు కాంట్రాక్ట్‌లు ఇచ్చారని, అప్పు డు ఆయన రేవంత్?రెడ్డి బావమరిది అని గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. బడా కాంట్రాక్టులు చేసే ఓ తిమింగలాన్ని రక్షించేందుకే గుంటనక్క చిన్నచేప చుట్టూ టెండర్ల వ్యవహారాన్ని తిప్పుతోందని ఆరోపించారు. సృజన్‌రెడ్డి చిన్నచేప అని, ఆ బడా సంస్థకు రూ.25వేల కోట్ల కాంట్రాక్ట్ ఇప్పించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే సింగరేణికి రూ.25 వేల కోట్ల అప్పు పెట్టారని, కాంగ్రెస్ వచ్చాక అది రూ.50 వేల కోట్లయిందని, దీంతో సంస్థ జీతాల కోసం కూడా అప్పు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన టెండర్లలో హరీశ్‌రావు అండగా ఉండే ఓ సంస్థకూ కాంట్రాక్టు ఇచ్చారని ఆమె ఆరోపించారు.

**దళితులను అవమానించేలా హరీశ్ వ్యాఖ్యలు**
సింగరేణి టెండర్ల విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు లేఖ రాయనని, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే రాస్తానని హరీశ్‌రావు వ్యాఖ్యానించడం మొత్తం దళిత వర్గాలను అవమానించడమేన ని కవిత అన్నారు. గుంటనక్క కేంద్ర మంత్రికి లేఖ రాస్తాననడం వెనక కుట్ర దాగుందని, ఆ గుంటనక్క అడగ్గానే కిషన్‌రెడ్డి ఏదో పేరుతో కమిటీ వేశారని చెప్పారు. సింగరేణిలోని ఏజీఎం ర్యాంక్ అధికారితో కమిటీ వేస్తే ఆయన ఎండీని ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. జాగృతి పక్షాన భట్టి విక్రమార్కకు పలు ప్రతిపాదనలతో లేఖ రాస్తున్నట్లు తెలిపారు.

**కేటీఆర్‌పై ఒక నీతి.. మహిళపై ఒక నీతా..?**
గతంలో కేటీఆర్ మీద కథనం వస్తే ఆయన అనుచరులు చానెల్‌పై దాడి చేశారని.. అదే ఓ దళిత మ హిళపై కథనాలు ప్రసారం చేస్తే జర్నలిస్టులకు అండగా నిలిచారని కవిత ఆరోపించారు. బీఆర్ఎస్ దృష్టిలో కేటీఆర్‌కు ఒక నీతి, మహిళకు ఒక నీతా? అని ప్రశ్నించారు. ఏమాత్రం అవగాహన లేని యూట్యూబ్ చానెళ్ల మాదిరిగా శాటిలైట్ చానెళ్లలోనూ కథనాలు వేస్తున్నారని, దళి త ఆడబిడ్డల మీద అలాంటి కథనాలు వేయడంపై తాను ఎంతో బాధపడ్డానని చెప్పారు. గతంలో నిబంధనలను అతిక్రమించిన యూట్యూబ్ చానెల్ వాళ్ల ను బీఆర్ఎస్ ప్రభుత్వం అరెస్ట్ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి శాటిలైట్? చానెల్? ప్రతినిధులను కూడా అరెస్ట్ చేసిందని తెలిపారు. ఇదిలా ఉండగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చానెల్‌పై బీఆర్ఎస్ నిషేధం విధించడంపై కవిత స్పం దిస్తూ.. వారు ఆ చానెల్‌ను బ్యాన్ చేయడమేంటో కానీ, త్వరలోనే తెలంగాణ ప్రజలు బీఆర్ఎసను బ్యాన్ చేస్తారన్నారు. కాగా, రాష్ట్రంలో ఫోన్‌ట్యాపింగ్ జోక్ అయిందని, మునిసిపల్ ఎన్నికల కోసమే ప్రభుత్వం ఈ డ్రామా చేస్తోందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, తెలంగాణలో గెలిచే పార్టీ జాగృతి అని, అలాంటప్పుడు ఓడిపోయే పార్టీలోకి వెళ్లాల్సిన అవసరం తనకు లేదని కవిత అన్నారు. తాను కాంగ్రెస్ లోకి వస్తానని అడిగితే వద్దని చెప్పానంటూ టీపీసీసీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. 'మహేశ్ అన్నా.. మీరు నిద్రలో కలగన్నట్లున్నారు. వాస్తవంలోకి రండి. ఎవరికైనా చూపించుకొని, ఏదైనా బొట్టు పెట్టించుకోండి' అని కవిత ఎద్దేవా చేశారు. 'జాగృతిని పటిష్ఠమైన పార్టీగా మార్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాం. నా పనిలో నేను నిమగ్నమై ఉంటే నన్ను బద్నాం చేయాలనే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు' అని చెప్పారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌నే జాగృతిలోకి రమ్మని ఆహ్వానిస్తున్నామని కవిత అన్నారు. ఒకవేళ వస్తే సీనియర్‌గా ఆయనకు జాగృతి జాతీయ కన్వీనర్ పదవిని ఇస్తామని చెప్పారు.

## 'శంబాల'తోనే మంచి గుర్తింపు వచ్చిందంటున్న శివకార్తీక్



ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా యాక్టర్‌గా సిల్వర్ స్క్రీన్‌పై కనిపించాలంటే చాలా కష్టాలు పడాలి. ఎన్ని కష్టాలు పడ్డా ఒక్కోసారి అవకాశం దొరుకుతుందనే భరోసా కూడా ఉండదు. సినీ ఇండస్ట్రీలో అవకాశాలు రావడం, వచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోవడం అంత సులభమైన విషయమేం కాదు. ఆత్మ విశ్వాసంతో ముందు కెళ్తూ వచ్చిన అవకాశాలను వినియోగించు కుంటూ నటుడిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న వ్యక్తుల్లో ఒకడు శివ కార్తీక్. ఈ నటుడు కెరీర్‌లో చాలా సినిమాలు చేసినప్పటికీ ఆదిసాయికుమార్‌తో కలిసి నంటించిన శంబాల తనకు మంచి గుర్తింపునిచ్చిందని అంటున్నాడు. జోష్ మూవీతో కెరీర్ షురూ చేసిన ఈ యాక్టర్ భీమిలి కబడ్డీ జట్టు, పిల్ల జమీందార్ సినిమాల్లో నటించాడు. అంతేకాదు లీడ్ యాక్టర్‌గా లజ్జా సినిమా చేసినా అంతగా వర్కవుట్ కాలేదు. ఆ తర్వాత ఆర్జీవీ కాంపౌండ్ నుంచి వచ్చిన భైరవ గీత సినిమాలో నటించాడు. ఈ సినిమా చూసి బోయపాటి శీను తనకు అఖండలో అవకాశం ఇచ్చారన్నాడు శివకార్తీక్. ఉగ్రం తర్వాత తన పర్‌ఫార్మెన్స్ మాట్లాడుకోవడం మొదలుపెట్టారని.. ఈ క్రమంలో తండేల్‌లో మంచి పాత్ర వచ్చిందని అన్నాడు శివకార్తీక్. విభిన్న పాత్రలు చేయాలనుకుంటున్న సమయంలో మనీశ్ అనే కో డైరెక్టర్ సాయంతో యుగంధర్ మునిని కలిశాను. అలా శంబాల సినిమాలో తనకు మంచి పాత్ర దొరికిందని చెప్పుకొచ్చాడు.

## విజయ్ దేవరకొండ మూవీకి పవర్ ఫుల్ టైటిల్..

### హ్యాట్రిక్ ఖాయమా



టాలీవుడ్ యూత్ స్టార్ విజయ్ దేవరకొండ మరోసారి ప్రేక్షకులను ఆశ్చర్యపరచే ప్రయత్నంలో ఉన్నాడు. ఈసారి అతను నేషనల్ క్రష్ రష్మిక మందన్నతో కలిసి ఓ భారీ పీరియాడికల్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నాడు. 'టాక్సీవాలా'తో తనకంటూ ప్రత్యేకమైన స్టైల్?ను నిరూపించిన దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తుండటంతో ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం 'ఎఐ14' అనే వర్కింగ్ టైటిల్‌తో షూటింగ్ సాగుతుండగా, సోమవారం అధికారికంగా సినిమాకు సంబంధించిన టైటిల్?తో పాటు ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన విజయ్ ఫస్ట్ లుక్ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచింది. ఈ చిత్రానికి 'రణబలి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. కథా నేపథ్యం, థీమ్‌కు ఈ పేరు పర్ఫెక్ట్‌గా సరిపోతుందని మేకర్స్ భావిస్తున్నారట. బ్రిటీష్ పాలన కాలాన్ని బ్యాక్‌డ్రాప్‌గా తీసుకుని, 1854 నుంచి 1878 మధ్య జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ కథను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. విజయ్?ను ఇంతకు ముందు చూడని విధంగా ఓ డిఫరెంట్ పీరియాడికల్ పాత్రలో చూపించనున్నారని, ఈ సినిమా ఫ్యాన్స్ ఆకలి తీరేలా ఉంటుందని దర్శకుడు రాహుల్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు హైప్?ను మరింత పెంచాయి. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత విజయ్–రష్మిక జంట మూడోసారి తెరపై కనిపించనుండటంతో అభిమానులు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌ను హిట్‌గా ఫిక్స్ చేసుకున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమాతో పాటు, విజయ్ ప్రస్తుతం 'రౌడీ జనార్దన' వంటి ఇతర ప్రాజెక్టులతోనూ బిజీగా ఉండటం విశేషం. కొన్నాళ్లుగా విజయ్ దేవరకొండకి సరైన సక్సెస్ లేదు. మరి ఈ చిత్రాలలో ఏ మూవీ విజయ్‌కి లక్కీ మూవీగా మారుతుందో చూడాలి.

# ముగ్గురు సీనియర్ స్టార్ హీరోస్ ఒకే ఫ్రేములో



చిత్ర పరిశ్రమతో దశాబ్దాలుగా ఆత్మీయ అనుబంధం కలిగిన ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ గురవారెడ్డి మరోసారి నెట్టింట చర్చనీయాంశంగా మారారు. టాలీవుడ్?లోని పలువురు స్టార్ హీరోలతో స్నేహబంధం కొనసాగిస్తున్న ఆయన, తాజాగా మెగాస్టార్ చిరంజీవి, కింగ్ నాగార్జున, విక్టరీ వెంకటేష్?లతో కలిసి గడిపిన మధుర క్షణాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ అరుదైన కలయికకు సంబంధించిన ఫోటోలు, భావోద్వేగ పోస్ట్ అభిమానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. సంక్రాంతి కానుకగా విడుదలైన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఘన విజయం సాధించిన సందర్భంగా నిర్మాత మేఘా కృష్ణారెడ్డి నివాసంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేడుకలో ఈ ముగ్గురు దిగ్గజాలు కలుసుకున్నారు. ఆ వేడుకలో భాగంగా డా. గురవారెడ్డి కూడా పాల్గొని, తనకు ఎంతో ప్రియమైన హీరోలతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన పోస్ట్?లో చిరంజీవి స్వయంకృషితో ఎదిగిన ప్రతీకగా, నాగార్జున రాజసం కలిగిన స్టార్?గా, వెంకటేష్ ప్రతి ఇంటి పెద్ద కొడుకులా ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయిన నటుడిగా అభివర్ణించారు. స్టార్?డమ్ కంటే ముందుగా వారు సాధారణ మనుషుల్లా కనిపిస్తారని, అదే తనకు వారిపై మరింత గౌరవాన్ని పెంచిందని ఆయన పేర్కొన్నారు. "వారితో ఉన్నప్పుడు ఆడంబరాల తారలుగా కాకుండా, కళతో మనల్ని ఊయలలూపే సాలీడు జాలంలా అనిపిస్తారు" అంటూ గురవారెడ్డి రాసిన మాటలు ఇప్పుడు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చివర్లో సరదాగా "నన్ను చూసి ఏదో యాక్టర్ అనుకోకండి... నేను ఎముకల డాక్టర్?నే" అంటూ చేసిన కామెంట్ ఈ పోస్ట్?కు మరింత ప్రత్యేకత తీసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతూ, తెలుగు సినిమా అభిమానుల్లో హృదయాన్ని తాకే జ్ఞాపకంగా నిలుస్తోంది. అయితే ఈ పిక్?లో బాల?య్య మిస్ కావ?డం కాస్త నిరాశ ప?రుస్తుంది. సీనియ?ర్ హీరోస్ ఇప్ప?టికీ అంతే ఫ్రెండ్లీగా ఉంటున్నారు. వీరితో పాటు బాల?య్య కూడా ఉండి ఉంటే ఆ పిక్?కి మ?రింత నిండుద?నం వ?చ్చి ఉండేద?ని కొంద?రు చెప్పుకొస్తున్నారు.

# మాస్ రాజా ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్




మాస్ మహారాజా రవితేజ, క్లాస్ సినిమాల దర్శకుడు శివ నిర్వాణ క్రేజీ కాంబినేషన్?లో సరికొత్త చిత్రం పట్టాలెక్కడానికి సిద్ధమైంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాకు ఆ=77 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు మేకర్స్. రిపబ్లిక్ డే కానుక?గా సోమవారం ఉదయం 10 గంటలకు ఈ సినిమా అధికారిక టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను చిత్ర యూనిట్ ఘనంగా విడుదల చేయనుంది. ప్రస్తుతం ఈ చిత్రానికి 'ఇరుముడి' అనే టైటిల్?ను ఖరారు చేసే ఆలోచనలో ఉన్నట్లు టాలీవుడ్ సమాచారం. సాధారణంగా శివ నిర్వాణ సినిమాల్లో ఉండే సున్నితమైన ప్రేమకథల కంటే భిన్నంగా, ఇది ఒక పవర్?ఫుల్ యాక్షన్ రివెంజ్ డ్రామాగా తెరకెక్కుతోంది. తన కూతురిని కాపాడుకోవడం కోసం ఒక తండ్రి చేసే పోరాటం, అతని విముక్తి ప్రయాణం చుట్టూ ఈ కథ నడవనుంది. ఇందులో రవితేజ సరసన హీరోయిన్?గా ప్రియా భవాని శంకర్ నటిస్తుండగా, తమిళ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ స్వరాలు సమకూరుస్తున్నారు. 'నిన్ను కోరి', 'మజిలీ' వంటి విజయాల తర్వాత 'ఖుషి'తో మిశ్రమ ఫలితాన్ని అందుకున్న శివ నిర్వాణ, ఈ సినిమాతో ఎలాగైనా భారీ హిట్ కొట్టాలనే పట్టుదలతో ఉన్నారు. సంక్రాంతికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' (దీవీఔ) సినిమాతో సందడి చేసిన రవితేజ, ఇప్పుడు ఈ సరికొత్త మాస్ అండ్ ఎమోషనల్ సబ్జెక్ట్?తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

# నిఖిల్ డైరెక్టర్‌తో నితిన్ సినిమా..

# ఈ సారి బ్రేక్ అందుకునేనా.. ?




చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న యువ హీరోల్లో ఒకరు నితిన్. చివరగా తమ్ముడు సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆడలేకపోయింది. ఫైనల్?గా తన కొత్త ప్రాజెక్ట్ 36వ సినిమాను ప్రకటించాడు. ఈ సారి నిఖిల్? హీరోతో తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయ్యాడు. ఎక్కడికి పోతావు చిన్నవాడా సినిమాతో నిఖిల్‌కు మంచి బ్రేక్ అందించాడు డైరెక్టర్ వీఐ ఆనంద్. చివరగా ఊరు పేరు భైరవకోన సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వీఐ ఆనంద్? తాజాగా నితిన్‌తో సినిమా చేస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతున్నాడు. సైన్స్ ఫిక్షన్? జోనర్‌లో రాబోతున్న ఈ మూవీ ప్రీ లుక్? పోస్టర్?ను షేర్ చేశారు మేకర్స్. గుబురు గడ్డంతో ఉన్న నితిన్ సిగరెట్ తాగుతుండటం చూడొచ్చు. ఇంతకీ వీఐ ఆనంద్? నితిన్‌తో ఎలాంటి సబ్జెక్టును ప్లాన్ చేస్తున్నాడనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరోయిన్, మ్యూజిక్ డైరెక్టర్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు, షూటింగ్ ఎప్పటినుంచి మొదలవుతుందనే వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది నితిన్ టీం. మరి నిఖిల్‌ను బ్రేక్ అందించిన వీఐ ఆనంద్ నితిన్‌కు కూడా మంచి సక్సెస్ అందించాలని మూవీ లవర్స్ ఆకాంక్షిస్తూ.. ఇద్దరికి ఆల్? ది బెస్ట్ చెబుతున్నారు. నో బాడీ.. నో రూల్స్ క్యాప్షన్?తో రాబోతున్న ఈ సినిమా ప్రీ లుక్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.